RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 173 Vol: 173 | జులై 24 శుక్రవారం 2026 July 24 Fryday2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

నీట్‌పై చర్చకు మేం సిద్ధం... విపక్షాలు సిద్ధమా?

2

## కాంగ్రెస్, కమ్యూనిస్టులవి
## జంతర్ మంతర్ రాజకీయాలు

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపాటు**




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు చౌకబారు రాజకీయాలు చేస్తున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తమ పాలనలో ప్రశ్నాపత్రాలు లీకైనప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎవరైనా తమ పదవులకు రాజీనామాలు చేశారా అని ఆయన ఘాటుగా నిలదీశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో

➤ మిగతా 2వ పేజిలో..

## గ్లోబరీనా కేటీఆర్
# బినామీ సంస్థే

**27 మంది విద్యార్థుల మృతికి క్షమాపణ చెప్పాలి: సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ జనసంఘర్షణ :**
గ్లోబరీనా సంస్థ ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో ఇంటర్మీడియట్ ఫలితాల మూల్యాంకనంలో గ్లోబరీనా సంస్థ చేసిన తీవ్ర తప్పిదాల వల్లే 27 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. ఆ తర్వాత సదరు సంస్థ పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్టులు పొందిందని, నీట్ కుంభకోణం వెనుక కూడా ఇలాంటి పునాదులే ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థుల మరణాలకు కేటీఆర్ బాధ్యత వహిస్తూ తెలంగాణ సమాజానికి, అమరవీరుల స్తూపం వద్ద క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నిస్తూ, బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒకటేనని విమర్శించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై మాట్లాడుతూ, బిజెపి కుట్రపూరితంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లను తొలగించే అవకాశం ఉందని సీఎం హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీల ఓట్లు పోతే కాంగ్రెస్ ఓట్లు పోయినట్లేనని, అందుకే

➤ మిగతా 2వ పేజిలో..

## నీట్ పేపర్ లీకేజీపై
# పార్లమెంట్‌లో సమరం

**విద్యాశాఖ మంత్రి రాజీనామాకు విపక్షాల డిమాండ్, ఉభయసభలు వాయిదా**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**
నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం పార్లమెంట్‌ను తీవ్రంగా కుదిపేస్తోంది. గురువారం ఉదయం సభ ప్రారంభమైన కొద్ది సేపటికే ప్రతిపక్షాల ఆందోళనలతో ఉభయసభలు స్తంభించిపోయాయి. లీకేజీ ఉదంతానికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. సభ ప్రారంభమైన రెండే నిమిషాల్లోనే తొలుత మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడగా, అనంతరం పునఃప్రారంభమైనా నిరసనల హోరు తగ్గకపోవడంతో లోక్‌సభ మరియు రాజ్యసభలు రోజంతా వాయిదాల పర్వానికి గురయ్యాయి. రాజ్యసభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు,

➤ మిగతా 2వ పేజిలో..

## నీట్ వివాదంపై సీజేపీ
## దేశవ్యాప్త నిరసన పిలుపు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**
నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఉదంతంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) శుక్రవారం రోజున దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవల జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, యువతపై పోలీసులు ప్రదర్శించిన కఠిన వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆ పార్టీ వెల్లడించింది. ఈ నిరసన కార్యక్రమాలకు అవసరమైన పోలీసు అనుమతులు పొందుతూనే, అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని విద్యార్థి, యువజన సంఘాలకు సూచించింది. పేపర్ లీక్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, ఈ రకమైన నిరసనలకు సీజేపీ పిలుపునివ్వడం రాజకీయంగా

➤ మిగతా 2వ పేజిలో..

## పేపర్ లీక్ కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

**ప్రధాని నరేంద్ర మోదీ**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**
దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన తీవ్ర నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. పేపర్ లీకేజీ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. ఈ ఉదంతంలో ప్రమేయం ఉన్న నిందితులకు త్వరితగతిన, కఠినమైన శిక్షలు పడేలా చూసేందుకే ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టులను తీసుకువస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చట్టపరమైన, పరిపాలనాపరమైన చర్యలను తక్షణమే వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దేశంలో విద్యార్థుల

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ డీజీపీ కార్యాలయంలో
## కానిస్టేబుల్ ఆత్మహత్య

**సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణం**

**హైదరాబాద్ జనసంఘర్షణ :**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో (డీజీపీ ఆఫీస్) గురువారం తెల్లవారుజామున ఒక కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. గ్రేహౌండ్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న స్వామి అనే వ్యక్తి గురువారం

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి..** తెల్లవారుజామున సుమారు 5:30 గంటల ప్రాంతంలో కార్యాలయ ప్రాంగణంలోని వాష్‌రూమ్‌లోకి వెళ్లి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని ప్రాణాలు తీసుకున్నారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఉన్నతాధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరానప్పటికీ, బెట్టింగ్‌ల వల్లే స్వామి ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఘటనా స్థలి వద్ద లభించిన స్వామి డైరీ ఆధారంగా పోలీసులు సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో తన కుమారుడిని ఉద్దేశించి "ఏదైనా తప్పు ఉంటే అది నా వల్లే జరిగింది. నీ తల్లి, చెల్లెలు ఏ తప్పూ చేయలేదు, వాళ్లు చాలా మంచివాళ్లు. నేను లేకపోయినా నా భార్యాపిల్లలను ఎవరైనా వేధిస్తే దెయ్యమై వదిలిపెట్టను. అమ్మను, అక్కను జాగ్రత్తగా చూసుకో" అని రాసి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారు. విషయం తెలుసుకుని డీజీపీ ఆఫీస్‌కు చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# నీట్ వివాదంపై సీజేపీ దేశవ్యాప్త నిరసన పిలుపు

**మొదటిపేజీ తరువాయి..** ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆందోళనల్లో నీట్ లీకేజీపై సీజేపీ డిమాండ్లను బహిరంగంగా చదివి వినిపించాలని, బాధితులకు మద్దతుగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి సానుకూల నినాదాలు మాత్రమే చేయాలని పార్టీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలకు తావివ్వకుండా, ట్రాఫిక్‌కు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా కేవలం అనుమతించిన ప్రాంతాలకే పరిమితమై శాంతియుతంగా నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. మరోవైపు నీట్ వ్యవహారంపై త్వరితగతిన విచారణ జరిపేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ ఆందోళనల నేపథ్యంలో భద్రతా కారణ దృష్ట్యా న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళన తీవ్రత ఎక్కువగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో దుకాణాలు, వ్యాపార సముదాయాలను గురువారం సాయంత్రం 6:30 గంటలకే మూసివేయాలని వ్యాపారులను కోరింది. ఎన్‌డీటీఏ తీసుకున్న ఈ నిర్ణయంపై ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. వేళకంటే ముందే షాపులు మూసివేయించడం, జంతర్ మంతర్ వద్ద భారీగా పోలీసులను మోహరించడం చూస్తుంటే నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ప్రభుత్వం మరోసారి బలప్రయోగానికి సిద్ధపడుతోందనడానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

## పేపర్ లీక్ కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

**మొదటిపేజీ తరువాయి..** ప్రయోజనాలను పరిరక్షించడానికే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. దేశ యువత సంక్షేమం, వారి ప్రకాశవంతమైన భవిష్యత్తు కంటే తమకు మరేదీ ముఖ్యం కాదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువత భవిష్యత్తుతో ఆడుకుంటూ, వారి ఆశలను దెబ్బతీసేందుకు ప్రయత్నించే ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. విద్యార్థుల ప్రయోజనాల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న వరుస కఠిన చర్యల్లో ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు ఒక కీలక అడుగు అని ఆయన పునరుద్ఘాటించారు.

### ఇంటింటికీ చెట్టును ప్రారంభించిన సర్పంచ్

**నిజామాబాద్, :** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ చెట్టు' కార్యక్రమాన్ని సర్పంచ్ విజయకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి మొక్కను స్వయంగా నాటి, ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కొత్తపల్లిని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. నేరేడు, వేప, మామిడి, చింత, రావి వంటి నీడనిచ్చే, ఔషధ గుణాలున్న మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చేయడమే నిజమైన బాధ్యత అని అన్నారు. గ్రామంలోని పార్కులు, రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాల్లో కూడా విస్తృతంగా మొక్కలు నాటి వాటికి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్లోబరీనా కేటీఆర్ బినామీ సంస్థే

**మొదటిపేజీ తరువాయి..** ఓటు హక్కుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఓటు హక్కు లేకపోతే ప్రభుత్వ పథకాలు, ఆధార్ కార్డు, సంక్షేమ ఫలాలు దక్కవు, చివరకు గుర్తింపే లేకుండాపోతుంది" అని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు జరగకుండా ఉండేందుకు బీఎల్వోలను అప్రమత్తం చేశామని, ఎస్‌ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎమ్మెల్యేలందరూ తమ గ్రామాలు, నియోజకవర్గాల్లోనే ఉండి పరిశీలించాలని ఆదేశించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తిలోదకాలు ఇచ్చి తీవ్ర అవినీతికి పాల్పడ్డారని, అందుకే కేసీఆర్ కొన్నాళ్ల పాటు హరీష్‌రావుకు మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బ్యారేజ్ కట్టింది, కూల్చింది బీఆర్‌ఎస్ నేతలేనని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను పునరుద్ధరించామని, గతంలో దాన్ని మూసివేసిన బీఆర్‌ఎస్ నేతలే ఇప్పుడు అక్కడే నిరసన తెలుపుతామనడం విడ్డూరంగా ఉందన్నారు. హైడ్రా సంస్థ రాజధాని పరిధిలో అద్భుతంగా పనిచేస్తూ ఆక్రమణలకు గురైన అనేక ప్రభుత్వ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంటోందని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

## నీట్ పేపర్ లీకేజీపై

# పార్లమెంట్ లో సమరం

**మొదటిపేజీ తరువాయి..** ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ... రూల్ 267 కింద నీట్ అంశంపై తక్షణమే సమగ్ర చర్చ చేపట్టాలని తాము కోరుతున్నప్పటికీ ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కేంద్రం అవమానించిందని ఆయన మండిపడ్డారు. పేపర్ లీకేజీ జరిగిందని ప్రభుత్వం అంగీకరించినందున, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసిన తర్వాతే మరేదైనా చర్చకు తాము సిద్ధమని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఖర్గే స్పష్టం చేశారు.

మరోవైపు విపక్షాల వైఖరిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలే నీట్ అంశంపై అసలైన చర్చ నుంచి తప్పించుకోవాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. చర్చకు ముందే విపక్షాలు షరతులు విధించడం సరికాదని, ఈ అంశంపై సభలో తమ వాదనలు వినిపించే పూర్తి హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఇదిలావుండగా, పార్లమెంట్ లోపలే కాకుండా వెలుపల కూడా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గాంధీ విగ్రహం సమీపంలో ఇండియా కూటమి, ఎన్డీయే ఎంపీలు పోటాపోటీగా నిరసనలకు దిగారు. ఇరుపక్షాల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ, నినాదాలతో పార్లమెంట్ ప్రాంగణాన్ని హోరెత్తించారు.

### భూ వివాదంలో సినీ నిర్మాతలపై కేసులు

**వ్యాపారవేత్త రవిశంకర్ ఫిర్యాదు**

**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న భూవివాదం నేపథ్యంలో ప్రముఖ సినీ నిర్మాత సి. కల్యాణ్, నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణతో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యాపారవేత్త కాంతమనేని రవిశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూబ్లీహిల్స్‌లోని ఉమెన్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న ఎ÷-లాట్ నంబర్?89పై యాజమాన్య వివాదం కొనసాగుతోంది. ఈ స్థలం తమదేనంటూ సి. కల్యాణ్, బూరుగుపల్లి శివరామకృష్ణ గతంలో కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 10న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, సదరు స్థలం ఫిర్యాదుదారు కాంతమనేని రవిశంకర్ ఆధీనంలోనే కొనసాగాలని, అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించరాదని ఆదేశించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా నిందితులు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గేటు, తాళాలు ధ్వంసం చేశారని, అక్కడ ఉన్న సామగ్రిని చెల్లాచెదురు చేసి, సిబ్బందిని బెదిరించడంతో పాటు నిర్మించిన గదిని కూడా కూల్చివేశారని రవిశంకర్ ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

–

## కాంగ్రెస్, కమ్యూనిస్టులవి జంతర్ మంతర్ రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి..** కూడా పలుమార్లు పేపర్ లీకేజీలు జరిగాయనే విషయాన్ని ఆ పార్టీ నేతలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... జంతర్ మంతర్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న నిరసనలు దురదృష్టకరమని, ఇవన్నీ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గతంలో షాహీన్ బాగ్ ఆందోళనల్లో పాల్గొన్న శక్తులే ఈ నిరసనల వెనుక కూడా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్‌కు పాల్పడిన దోషులను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపిందని, విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం వాటిల్లకుండా పునఃపరీక్షను కూడా సమర్థవంతంగా నిర్వహించిందని వివరించారు. పేపర్ లీకేజీలను అరికట్టేందుకు 2024లోనే కఠినమైన కొత్త చట్టాన్ని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తుచేశారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా లీకేజీ బాధ్యులకు మరింత కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు. కేంద్రాన్ని ప్రశ్నించే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు లేదని, ఏ ముఖం పెట్టుకుని ప్రధాని నివాసం ముందర ధర్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి ప్రశ్నపత్రం లీకైనప్పుడు ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. తెలంగాణలో చలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టే హక్కు కాంగ్రెస్‌కు లేదని, ఆ పార్టీ నేతలకు విద్యార్థులపై ఏమాత్రం ప్రేమ లేదని కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.

# నీట్‌పై చర్చకు మేం సిద్ధం... విపక్షాలు సిద్ధమా?

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సవాల్**

**న్యూఢిల్లీ:**
దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నీట్ పరీక్షల నిర్వహణ, పేపర్ లీకేజీ వ్యవహారంపై పార్లమెంట్ వేదికగా బహిరంగ చర్చకు రాగలరా అని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు విపక్ష కూటమి నాయకులు పార్లమెంట్‌లో చర్చకు రాకుండా పారిపోతున్నారని ఆయన ఆరోపించారు. సభలో చర్చ జరిగితే విపక్షాల ద్వంద్వ వైఖరి బయటపడుతుందనే భయంతోనే వారు వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌కు బాధ్యులైన దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రకటనపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో బీజేపీ అధ్యక్షుడు మీడియా వేదికగా స్పందించారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు సంబంధించిన ఏ అంశంపైనైనా లోక్‌సభలో సమగ్రంగా చర్చించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం సంపూర్ణ సిద్ధంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ రాజకీయ ప్రస్థానమంతా పారిపోవడమేనని ఎద్దేవా చేసిన నితిన్ నబిన్, గత ఐదారు పదుల కాలంగా యువతను మోసం చేయడం, రెచ్చగొట్టి దారి మళ్లించడమే కాంగ్రెస్ నైజమని మండిపడ్డారు. విపక్షాలు యువతను కేవలం ఆందోళనకారులుగా మాత్రమే చూశాయని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశ యువతకు సురక్షితమైన, ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

**క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు**

**రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక**

**హైదరాబాద్, జులై23 :** 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు.

తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# ఎల్‌నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

- వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలి
- కేవీకే రుద్రూర్ సీనియర్ శాస్త్రవేత్త డా. కె. ఇందుధర్ రెడ్డి





రుద్రూర్,/ జూలై 23:/(జన సంఘర్షణ)

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో తగిన మార్పులు చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం, రుద్రూర్ సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. కె. ఇందుధర్ రెడ్డి సూచించారు. వ్యవసాయ కళాశాల, జగిత్యాల విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, రుద్రూర్ ఆధ్వర్యంలో గురువారం హెగ్డోలి, సాలూర, ఖాజాపూర్ గ్రామాల్లో పార్టిసిపేటరి రూరల్ అప్రైజల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో వ్యవసాయ పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, పంటల సరళి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థినులు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులు ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్న పంటలు, పంటల సరళి, వనరులకు సంబంధించిన వివరాలను చిత్రాల రూపంలో రూపొందించి రైతులకు ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డా. కె. ఇందుధర్ రెడ్డి ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, కంది, సోయాచిక్కుడు, పెసర, మినుము వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. వరి సాగు చేసే రైతులు నీటి వినియోగాన్ని తగ్గించేందుకు 'ఆల్టర్‌నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్' పద్ధతిని అవలంబించాలని తెలిపారు. ఈ పద్ధతిలో అవసరాన్ని బట్టి పొలానికి నీరు పెట్టడం, అనంతరం కొంతకాలం నీటిని నిలిపివేయడం ద్వారా నీటి పొదుపు సాధించవచ్చని వివరించారు. అలాగే యూరియా వంటి ఎరువులను మోతాదుకు మించి వినియోగిం చకుండా శాస్త్రీయ పద్ధతిలో వాడాలని సూచించారు. 35 రోజుల కంటే ఎక్కువ వయస్సు ఉన్న నారును నాటే సమయంలో ఒక కుదురుకు నాలుగు నుంచి ఐదు పిలకలు ఉండేలా నాటుకోవాలని రైతులకు సూచించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా పంట దిగుబడులను కాపాడుకోవడంతో పాటు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని డా. ఇందుధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెగ్డోలి, సాలూర, ఖాజాపూర్ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు, విద్యార్థినులు, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేలు

23-7-2026 జన సంఘర్షణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ సందర్భంగా డా. భూక్యా ఉదయ జ్యోతి – డా. భూక్యా ప్రసాద్ దంపతులు, కాసాని నాగ శేష పద్మ – కాసాని చంద్ర మోహన్ దంపతుల ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ముందస్తుగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.. అనంతరం రోగులకు మెడిసిన్స్, మరియు పండ్లను అందజేశారు.. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. రెడ్డిగూడెం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్ గారికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డా. భూక్యా ఉదయ జ్యోతి – డా. భూక్యా ప్రసాద్ దంపతులు, కాసాని నాగ శేష పద్మ – కాసాని చంద్ర మోహన్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, సీతారామస్వామి, రావు జోగేశ్వరరావు, జ్యూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, సంక ప్రసాద్, చిన్నశెట్టి నరసింహం, చందా లక్ష్మీ నర్సయ్య, గూడవర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు నారం రాజశేఖర్, సాధు జ్యోత్స్న, సత్యవరపు సంపూర్ణ,



రఘురాం, ఆరేపల్లి గోవింద్, మోటూరి మోహన్, పానుగంటి లక్ష్మణరావు, రెడ్డిమల్ల నాగయ్య, బోలికొండ చెన్నారావు, ఉమ్మల శ్రీనివాస్ రెడ్డి, కునుసోత్ నవీన్, శ్రీను, అప్పారావు, ఏసు, గంగాధర్, తగరం హరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# బాన్సువాడలో ఘనంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న పోచారం భాస్కర్ రెడ్డి..
- అభిమానుల ఘన స్వాగతం

బాన్సువాడ ప్రతినిధి / జూలై 22 / జన సంఘర్షణ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు బాన్సువాడ పట్టణంలో అంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పోచారం భాస్కర్ రెడ్డి తన తండ్రి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, తల్లి పుష్ప దంపతుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల ఆశీస్సులు పొందడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అంతకుముందు బుడిమి చౌరస్తా నుంచి పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఆయన నివాసం వరకు ఘనంగా తరలివచ్చారు. అభిమానుల నినాదాలతో బాన్సువాడ పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. నివాసం వద్ద నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన అభిమానులు గజమాలలు, శాలువాలతో పోచారం భాస్కర్ రెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు





తెలిపారు.పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయా మండల కేంద్రాల్లో అభిమానులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా తనపై అభిమానంతో జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ, తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులకు పోచారం భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అభిమానుల ప్రేమాభిమానాలు, ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఎంతో ప్రేరణనిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలి

- రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు

కోటగిరి, /జూలై 23:/(జన సంఘర్షణ)




వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతులకు ఎల్నినో ప్రభావం, వాతావరణ మార్పులు, వాటిని ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన వ్యవసాయ నిర్వహణ చర్యలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాజు మాట్లాడుతూ.. తక్కువ నీటి లభ్యతతో సాగు చేయగల పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు నీటి కొరతను అధిగమించడంతో పాటు పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా కందులు, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు తదితర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు తమకు అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవాలని ఏవో రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 23(జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మండలం సుతార్‌పల్లి గ్రామానికి చెందిన వడ్ల. పెంటయ్య అకాల మరణం పట్ల మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి.తిరుపతి రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, స్థానిక నాయకుల ద్వారా తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కల స్వామి, యేసు, సిద్ధరాములు, ఏర్పుల స్వామి, ఆర్సీ నర్సింలు, డి. స్వామి, డి. సత్తయ్య, రవి, లక్ష్మీపతి, పోచయ్య, స్వామి, యాదగిరి, నరసింహులు, వెంకటేష్, రాములు, రవి, నాగరాజు, రాగి అంజయ్యతో పాటు గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో అంబేద్కర్ చౌరస్తా ఘనంగా నిర్వహించిన పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

రుద్రూర్: జులై 23( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మాజీ డిసిసిబి చైర్మన్, యువ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ పోచారం భాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తు వారు ధైర్యవంతుడైన, చైతన్యవంతమైన నాయకుడని ఎప్పుడు అందరికి అందుబాటులో వుండి కార్యకర్తల బాగోగులు తెలుసుకుని అండగా వుండే నీకాసైన నాయకుడు అని వారికీ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి ఎప్పుడు సంతోషంగా ఉండేవిధంగా దేవుడు చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి నారోజి గంగారం, నాయకులు పత్తి రాము, నెరుగంటి బాలరాజు, కొండల్వాడి శంకర్, తోట సంగయ్య, పార్వతి ప్రవీణ్, అక్కపల్లి నాగేందర్, సంజీవ రెడ్డి, మొద్దుల నర్సయ్య, ఒరికే గంగారాం, పత్తి లక్ష్మణ్, పట్టెపు రాములు, తోట్ల గంగారం, సుభాని, ఆడప శంకర్, ఇమ్రాన్, జమీల్, సయ్యద్, ఇక్రమ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల మాజీ (డిసిసిపి) చైర్మన్ భాస్కర్ రెడ్డి వర్ని చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు

వర్ని: జూలై 23(జన సంఘర్షణ)





మొదట తన తండ్రి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు. పోచారం శ్రీనివాసరెడ్డి, తల్లి పుష్ప సమక్షంలో కేక్ కట్ చేసి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. బుడిమి చౌరస్తా నుండి పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వరకు స్వాగతం పలికి తన నివాసం వద్ద బాన్సువాడ నియోజకవర్గ అన్ని మండలాల అభిమానులు గజమాలతో సత్కరించి జన్మధిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాన్సువాడ ప్రజాప్రతినిధులు, నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పోచారం అభిమానులు బాన్సువాడ లోని పోచారం నివాసానికి చేరుకొని శాలువాలతో, గజమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోచారం భాస్కర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని వారి మండల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
శుక్రవారం
24 జులై 2026

# బీసీ బాలుర మణుగూరు గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి

- మౌలిక సదుపాయాలు అందించాలి
- ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ,జిల్లా అధికారులు స్పందించాలి
- విద్యార్థులతో భోజనం చేస్తూ వాళ్ల సమస్యలు తెలుసుకుంటున్న పిడిఎస్ యు నాయకులు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, జులై 23(జనసంఘర్షణ):**
మణుగూరు, బీసీ బాలుర గురుకుల పాఠశాల ని పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు అందించాలని గురుకులానికి సొంత భవనం లేకుండా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులానికి చుట్టూ ప్రహరీ లేక పాములు, తేళ్లు వస్తున్నాయని ప్రమాదం జరగకముందే విద్యార్థులకు రక్షణగా ప్రహరీ నిర్మించాలని లేదా ఉన్నతాధికారులు స్పందించి బీసీ గురుకులానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించి సొంత భవనాన్ని నిర్మించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం సమస్యలు పరిష్కారం చేస్తామని అనేక హామీలు ఇచ్చారని వారన్నారు. ఇప్పటివరకు విద్యారంగానికి సరైన బడ్జెట్ ఇవ్వకపోవడం వల్ల అనేక ఇబ్బందులు విద్యార్థులు పడుతున్నారని వారన్నారు. గురుకులా లకు సపరేట్ బడ్జెట్ కేటాయించి జిల్లాలో ఉన్న గురుకుల విద్యాలయాలకు కు సొంతభవనాలు నిర్మించి విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని వారి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా దారుణం అని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య గాలికి వదిలేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేరుతో వందల కోట్ల రూపాయల్ని ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కామన్ విద్యను తీసుకురావాలని ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యను కాపాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం పిడిఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు దండగుల రామ్ చరణ్ , సాత్విక్, సాగర్, సాకేత్, ప్రవీణ్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో నకిలీ నోట్ల కలకలం..!

- కిరాణా, మద్యం దుకాణాలే టార్గెట్..
- వ్యాపారుల్లో ఆందోళన

**బోధన్/జూలై 22 (జన సంఘర్షణ):**
బోధన్ పట్టణంలో నకిలీ నోట్ల చలామణి కలకలం రేపుతోంది. ముఖ్యంగా కిరాణా దుకాణాలు, మద్యం దుకాణాలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు నకిలీ నోట్లను చలామణి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.100, రూ.200 నోట్లను పోలిన నకిలీ కరెన్సీ నోట్లు చేతులు మారుతున్నట్లు సమాచారం. బుధవారం మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన కొందరు వ్యక్తులు నకిలీ నోట్లతో మద్యం కొనుగోలు చేసినట్లు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. నకిలీ నోట్లు అచ్చం అసలు కరెన్సీ నోట్లను పోలి ఉండటంతో వాటిని వెంటనే గుర్తించడం వ్యాపారులకు సవాలుగా మారుతోంది. ముఖ్యంగా చిన్నచిన్న కొనుగోళ్ల సమయంలో నకిలీ నోట్లను సులభంగా చలామణి చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోజువారీ వ్యాపారాలు ముగిసిన అనంతరం కౌంటర్లలోని నగదును లెక్కించే సమయంలోనే కొందరు వ్యాపారులు నకిలీ నోట్లను గుర్తిస్తున్నట్లు సమాచారం. దీంతో వ్యాపార వర్గాల్లో ఆందోళన నెలకొంది. నకిలీ నోట్ల చలామణిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, దీనికి పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. నకిలీ నోట్ల వ్యవహారాన్ని తేలికగా తీసుకుంటే భవిష్యత్‌లో మరింత విస్తరించే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా పోలీసులు అప్రమత్తమై నకిలీ నోట్ల ముఠా మూలాలను ఛేదించాలని ప్రజలు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రతి వ్యాపారి నగదు స్వీకరించే సమయంలో నోట్లను జాగ్రత్తగా పరిశీలించి, అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు.




# జూలై 24న అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం

- ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో స్వీయ సంరక్షణే కీలకం
- గుండె జబ్బులు, స్ట్రోక్ నివారణకు ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం

**నిజామాబాద్ బ్యూరో, జూలై 22 (జనసంఘర్షణ):**
ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని తామే కాపాడుకోవడంలో స్వీయ సంరక్షణ ఎంతో కీలకమని తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వాహణ అధికారి బి. సుధాకర్ తెలిపారు. అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 24న నిర్వహిస్తామని, ఆరోగ్య పరిరక్షణలో ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. స్వీయ సంరక్షణ అంటే కేవలం అనారోగ్యం వచ్చినప్పుడు వైద్యులను సంప్రదించడం మాత్రమే కాదని, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అలవాట్లను జీవనశైలిలో భాగం చేసుకోవడమేనని వివరించారు.




**ఛాతీ నొప్పిపై అప్రమత్తత అవసరం....**

108 అత్యవసర సేవల నిర్వహణ నివేదిక ప్రకారం 2026 జనవరి నుంచి జూన్ వరకు తెలంగాణలో 17,940 ఛాతీ నొప్పి సంబంధిత అత్యవసర కేసులు నమోదైనట్లు తెలిపారు. ప్రస్తుతం గుండె సంబంధిత సమస్యలు 30, 40 ఏళ్ల వయస్సులో ఉన్న వారిలోనూ కనిపించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. గుండె జబ్బులను ముందుగానే గుర్తించి నివారించేందుకు బీపీ, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్ వంటి ఆరోగ్య పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. పరీక్షలతో పాటు సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

**సామాన్య ప్రజల కోసం 'హార్ట్' 5-దశల స్వీయ సంరక్షణ ప్రణాళిక....**

హెచ్ – ఆరోగ్యకరమైన ఆహారం: ప్రతి భోజనంలో పండు, కూరగాయలను భాగం చేసుకోవాలి.
ఈ – వ్యాయామం: రాత్రి భోజనం తర్వాత కనీసం 30 నిమిషాలు నడవడం అలవాటు చేసుకోవాలి.
ఏ – అలవాట్లలో మార్పు: పొగాకు, మద్యం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండాలి.
ఆర్ – రెగ్యులర్ చెకప్: బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలను వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా చేయించుకోవాలి.
టి – ప్రశాంతమైన మనస్సు: ఒత్తిడిని తగ్గించేందుకు ధ్యానం, యోగా వంటి పద్ధతులను అలవాటు చేసుకోవాలి.

**స్ట్రోక్ నివారణలోనూ స్వీయ సంరక్షణే రక్షణ....**

108 ఈఎంఆర్ఐ అత్యవసర సేవల నిర్వహణ నివేదిక ప్రకారం గత ఆరు నెలల్లో తెలంగాణలో 5,025 స్ట్రోక్ సంబంధిత అత్యవసర కేసులు నమోదైనట్లు వెల్లడించారు. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు స్ట్రోక్‌కు ప్రధాన కారణాలుగా ఉంటాయని తెలిపారు. వీటిలో చాలా వరకు జీవనశైలిలో మార్పులు, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షల ద్వారా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.

**స్వీయ సంరక్షణ ఎందుకు ముఖ్యం?**

స్వీయ సంరక్షణ వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. మంచి పోషకాహారం, తగినంత నిద్ర, క్రమం తప్పని వ్యాయామం రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు పనిలో ఉత్సాహం, సామర్థ్యం పెరుగుతాయి. మన ఆరోగ్యం, అవసరాలపై శ్రద్ధ పెట్టడం ద్వారా ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది.

**స్వీయ సంరక్షణలో పాటించాల్సిన ముఖ్యమైన అలవాట్లు**

రోజూ పోషకాహారం తీసుకోవడం, కనీసం 7–8 గంటలు నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధ్యానం లేదా యోగా చేయడం, ఒత్తిడిని తగ్గించుకునేందుకు రోజువారీ జీవితంలో కొంత సమయం కేటాయించడం అవసరం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడపడం, మన భావాలను విశ్వసనీయ వ్యక్తులతో పంచుకోవడం కూడా మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అదేవిధంగా, ఫోన్, సోషల్ మీడియాకు కొంత సమయం దూరంగా ఉండటం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108కు కాల్ చేసి అత్యవసర వైద్య సేవలను వినియోగించుకోవడం కూడా స్వీయ సంరక్షణలో ఒక ముఖ్యమైన భాగమేనని బి. సుధాకర్ తెలిపారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. రోజువారీ జీవితంలో చిన్నచిన్న ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి అనేక సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చు. స్వీయ సంరక్షణను అలవాటుగా మార్చుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ కార్యక్రమంపై సమీక్ష

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలం, జులై 23(జనసంఘర్షణ):**




నాయుడుపేట గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్, ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పరిశీలించి, కార్యక్రమ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో అశ్వరావుపేట నియోజకవర్గ బి యల్ ఏ, కోఆర్డినేటర్ తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సోడే చలపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన నాయకులు, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, బి ఎల్ ఏ లు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎటువంటి అర్హులైన ఓటరు పేరు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి

- సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్

**మంచిర్యాల జిల్లా, మంచిర్యాల పట్టణం, జులై 23(జనసంఘర్షణ):**




దేశంలో నీట్ (ఎన్ ఇ ఇ టీ ) పేపర్ లీకేజీకి నిరసనగా సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల బస్టాండ్ ఆవరణలో నల్ల గుడ్డలతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీతో దేశంలో విద్యా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యానికి జవాబుదారీతనం వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, లేదా ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంతో తీవ్ర మనస్తాపానికి గురై దాదాపు 20 నుండి 30 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ మరణాలకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూల శోభన్ మాట్లాడుతూ.. లడఖ్ ప్రాంతంలో నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఉద్యమానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్, అశోక్, పున్నం, అలాగే జిల్లా కమిటీ సభ్యులు రంజిత్ కుమార్, ధగాం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో ఘనంగా ముగిసిన 72 గంటల అఖండ రుద్రాభిషేకం

- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న పెద్ద సంఖ్యలో భక్తులు.. వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు

**బోధన్ /జులై 22 /(జనసంఘర్షణ)**
బోధన్: బోధన్ పట్టణంలోని బ్రాహ్మణగల్లిలో కొలువుదీరిన శ్రీ దక్షిణముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం ప్రారంభమైన 72 గంటల అఖండ రుద్రాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిసింది. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సస్య శ్యామలంగా కళకళలాడాలని ఆకాంక్షిస్తూ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవం ముగింపు సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల హరహర మహాదేవ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ అఖండ రుద్రాభిషేక మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, ప్రశాంతతను కలిగించింది.



# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి

- **పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.**

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్, పర్వత్ నగర్ డివిజన్లలో నిర్వహించిన ఎస్ఆర్ఐ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరైనారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఆర్వోలు), కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అలాగే ఎలాంటి పొరపాట్లు లేకుండా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటరికి ఆ హక్కు వినియోగించే అవకాశం కల్పించాల్సిన బాధ్యత మనందరిదేనని ఆయన పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణ, తొలగింపులు వంటి అంశాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి సహాయం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నుంచి బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రతి అర్హులైన ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు,మస్తాన్ రెడ్డి, వేముల సత్యం, కనకయ్య రాజు, సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- **పాల్గొన్న ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.**


హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):



ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్ ను ఖండిస్తూ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,మల్లికార్జున ఖర్గే ల అరెస్టులను వ్యతిరేకిస్తూ ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహంకాళి నగర్ చౌరస్తా నుండి గుడ్ విల్ హోటల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీక్ అయినందుకు కాక్రోచ్ పార్టీ విద్యార్థులు నిరసన తెలుపుతుంటే పోలీసులు దౌర్జన్యంగా లాఠీ ఛార్జ్ చేయడం కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయం అని అన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నారని పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లు ప్రశ్నలు వేస్తుంటే వాయిదా వేసి వారిని బయటకు పంపించారు. అదే విద్యార్థుల దగ్గరకు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నిరసన తెలపడానికి వెళ్తే వారిని కొట్టి అన్యాయంగా అరెస్ట్ చేశారని అన్నారు. యూత్ వల్లనే గెలిచిన బిజెపి పార్టీ అదే యూత్ ని ఇంత తీవ్రంగా కొట్టి దాడి చేస్తారా అని ప్రశ్నించారు. ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోడీ బిజెపి పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాము భవిష్యత్తులో బిజెపికి ప్రజలే బుద్ధి చెప్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పట్వారీ శశిధర్, గోపాల్, భాస్కర్ రెడ్డి, వెంకట్ నాయక్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, రాజు గౌడ్, లలన్, లింగం, సుధాకర్, సత్తయ్య, నిరంజన్, అంజయ్య యాదవ్, మహేష్, రమేష్, ఖలీమ్ జనార్ధన్, జగదీష్, రామకృష్ణ, మహమ్మద్ రఫీ ,రాజు, శ్రీను, వాసు,మహిళలు శిరీష సత్తూర్, రాజ్యలక్ష్మి, వల్లి రమణ, రాజమణి, సంతోషమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి హైదర్ నగర్, సైబరాబాద్ నగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ ఎం. సంతోష్ తో నియోజకవర్గంలో వాటర్ వర్క్స్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రతి డివిజన్లో నీటి సమస్య మరియు డ్రైనేజ్ , సేవరేజ్ పైప్ లైన్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయని అలాగే పెండింగ్ పనులు కూడా పూర్తి చేసి సమస్య ఉన్న చోట కొత్త పైప్ లైన్ వ్యవస్థకు అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగింది ..ప్రధానంగా నీరు వచ్చే సమయము, ప్రెషర్ విషయంలో సరైన రీతిలో ప్రజలకు అందడం లేదని, అసహనం వ్యక్తం చేశారు.. ఇది వెంటనే సమస్య పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ప్రధానంగా వర్షాకాలం డ్రైనేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ సత్వరమే చర్యలు తీసుకోవాలని వెంటనే నిధులు మంజూరు చేసి ఎక్కడికి అక్కడ పనులు చేపట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ ,ఆవుల రవీందర్ రెడ్డి, సభియా గౌసుద్దీన్, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, డైరెక్టర్ నారాయణ, జిఎం. హరిశంకర్, డీజీఎం, వాటర్ వర్క్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశాలోని పూరీలో కేటీఆర్ సైకత శిల్పం

- **కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు**
- **పూరీ తీరాన ఏర్పాటు చేసిన చిర్రా రవీందర్ యాదవ్**
- **తెలంగాణ ఫ్యూచర్ సీఎంకు జన్మదిన శు భాకాంక్షలని వెల్లడి**
- **కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం**
- **మారింది ప్రభుత్వమే.. ప్రజల మనస్సులో స్థానం కాదు**
- **ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో స్పష్టం**
- **పర్యాటకులను ఆకట్టుకున్న కేటీఆర్ సైకత శిల్పం**
- **తమ ఫోన్ లో కేటీఆర్ ఫోటోలను తీసుకుంటూ శు భాకాంక్షలు తెలిపిన టూరిస్టులు**
- **సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్**

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. 50వ జన్మదినం సందర్భంగా పూరీ తీరాన ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. శేరిలింగంపల్లికి చెందిన ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంను ఏర్పాటు చేశారు. కేటీఆర్ పై తమకు ఉన్న అభిమానాన్ని చాటారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం అంటూ పేర్కొన్నారు. టూరిస్టులు కేటీఆర్ సైకత శిల్పం చిత్రాన్ని తమ ఫోన్ లల్లో ఫోటోలు తీసుకొని మురిసిపోయారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం కేటీఆర్ అంటూ జన్మదిన శు భాకాంక్షలను తెలిపారు. తెలంగాణలోని కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం కేటీఆర్ అని నిర్వాహకులు పేర్కొన్నారు. మారింది ప్రభుత్వమే.. ప్రజల మనస్సులో స్థానం కాదు, ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో పేర్కొన్నారు. సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని వెల్లడించారు. పార్టీ అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో కేటీఆర్ నాయకత్వంలో




బ్రహ్మాండమైన మెజార్టీని సాధించబోతున్నామని తెలిపారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరమి కొట్టే పరిస్థితులు దగ్గర్లోనే ఉన్నాయని, కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలను ఘనంగా చిర్రా రవీందర్ యాదవ్ నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం, జులై 23(జనసంఘర్షణ):

లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోతో పాటు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ.. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల శాంతియుత నిరసనకు మద్దతు తెలిపిన, రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకుడిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో



ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు ఎంత మాత్రం సమర్థనీయం కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీమల మర్రి మురళి కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల బుచ్చిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుందర్ సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,బ్రహ్మానంద రెడ్డి, లంక రాజు, డాక్టర్ రంగారావు,మైప జోగారావు, మాజీ ఎంపిటిసి మడకం పద్మజ, మేడబత్తిని వాసు, తాండవ రాయుడు, గూడపాటి రంజిత్ కుమార్,మాజీ ఎంపిటిసి కుంజా నాగేశ్వరరావు, మేడబత్తిన మనోహర్, నూప కృష్ణ, ఇరప వేణు,శ్రీదేవి, శిరీష,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోటగిరి/, జూలై 23 /(జనసంఘర్షణ):

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల భాస్కర్ రెడ్డి కటౌట్లను ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణతో పాటు అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడిగా భాస్కర్ రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్న భాస్కర్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పలువురు పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భంగా కోటగిరి మండల






డైనమిక్ నాయకుడు, మైనార్టీ నేత జుబేర్ బాయ్ మాట్లాడుతూ.. పోచారం కుటుంబంతో తనకు ఎంతోకాలంగా ఆత్మీయ అనుబంధం ఉందని, వారి కుటుంబం ప్రజలకు అందిస్తున్న సేవలను తాను ఎప్పటికీ మరువలేనని అన్నారు. పోచారం కుటుంబానికి తాను ఎంతో రుణపడి ఉన్నానని సభాముఖంగా పేర్కొన్నారు. ప్రజాసేవ, ఆత్మీయత, కార్యకర్తల పట్ల అభిమానం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలు రాజకీయ జీవితానికి ఆదర్శంగా నిలుస్తాయని, పోచారం భాస్కర్ రెడ్డి భవిష్యత్తులో మరింత ప్రజాదరణ పొందాలని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోకోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, వైస్ చైర్మన్ కులకర్ణి అనిల్, కోటగిరి, కొత్తపల్లి చైర్మన్లు కూచి సిద్ధు,డా.సునీల్ మాజీ ఉమ్మడి మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ పత్తి లక్ష్మణ్, మాజీ అబ్దుల్ హమీద్, మైనార్టీ యంగ్ డైనమిక్ లీడర్ జుబేర్ బాయ్, మాజీ జిల్లా,మండలం కోఆప్షన్ సభ్యులు సిరాజుద్దీన్, బాబు ఖాన్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు ఖాదర్, కోటగిరి, పోతంగల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమం

- **బిఎల్ఓలకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత.**

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):



శేరిలింగంపల్లి నియోజకవర్గం శంశిగుడా ఎల్లమ్మబండలోని పలు కాలనిలలో బిఎల్ఓలు, బిఎల్ఏలు కలిసి ఓటరు నమోదు పక్రియలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత వారివద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి అధికారులు కచితంగా వెళ్లాలని ఒకవేళ వారు ఆ అడ్రెస్ లో లేకపోతే ఆ ఇంటి యజమానులకు ఓటరు నమోదు ప్రక్రియ ఇంటి యజమానులకు వివరించి అద్దెదారుల వివరాలు చెప్పి వారినుండి ఫోన్ నబరు తీసుకోవాలని అలాగే అక్కడున్న కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులను అడిగి తెల్సుకోవాల్సిన అవసరం ఉందని ఇది మన అందరి బాధ్యత అని ఈ ఓటరు నమోదు చేసుకుంటేనే రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందే ఆవశ్యకత ఉందని ఏదైనా సందేహాలు ఉంటే అధికారులను లేదా మముల్ని సంప్రదించిన మియొక్క ఓటరు నమోదు ప్రక్రియ సాపిగా సాగేవిదంగా చొరవ చూపుతామని చెప్పడం జరిగింది బిఎల్ఓ లు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే మా నాయకులను సంప్రదిస్తే వారికి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడాని ఎల్లవేల అందుబాటులో ఉంటామని వారు చెప్పడం జరిగింది.

# పేద విద్యార్థుల మోములో ఆనందం.. 'బొబ్బ' చారిటబుల్ ట్రస్ట్ విద్యా కానుక

- కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్'
- రూ. 3 లక్షల విలువైన 5000 నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సుల పంపిణీ.
- చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం.
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి సేవా దృక్పథంపై సర్వత్రా హర్షం.

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం చందానగర్ డివిజన్‌లో అంబరాన్నంటింది. సామాజిక బాధ్యతలో ఎప్పుడూ ముందుండే మాజీ కార్పొరేటర్, 'బొబ్బ చారిటబుల్ ట్రస్ట్' డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నాయకుడి జన్మదినాన్ని పేదలకు ఉపయోగపడేలా అర్థవంతంగా జరుపుకోవాలన్న సంకల్పంతో.. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ. 3 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భారీ ఎత్తున విద్యా సామగ్రిని బహుమతిగా అందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బొబ్బ నవత రెడ్డి, బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ పట్ల స్థానికంగా విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

**ఐదు పాఠశాలలు 600 మంది విద్యార్థులు**

ఈ పంపిణీ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలను ఈ 'గిఫ్ట్ ఏ స్మైల్' కోసం ఎంపిక చేశారు. ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్, వేముకుంట, ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్, వేముకుంట,వేమన వీకర్ సెక్షన్ ఎం.పి.పి స్కూల్, శివాజీ నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఇందిరా నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఈ ఐదు పాఠశాలల్లో చదువుకుంటున్న సుమారు 600 మంది విద్యార్థులకు 5000 కు పైగా నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సులను (ఒక్కో బాక్సులో 2 పెన్నులు, ఒక పెన్సిల్, స్కేల్, షార్పనర్, రబ్బర్) ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. నాణ్యమైన విద్యా సామగ్రి ఉచితంగా దక్కడంతో పేద విద్యార్థుల మోహాల్లో చిరునవ్వులు విరబూశాయి.

**ఆదర్శంగా 'బొబ్బ చారిటబుల్ ట్రస్ట్' సేవలు**



పేదరికంలో ఉన్న విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు. ఈ బృహత్తర కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, రాజన్న, ఎం.డి సలీం, చందర్ రావు, నగేష్ రెడ్డి, ప్రమోద్, అంజి, శేఖర్, వంశీ రెడ్డి, రామా రావు, అనంత రెడ్డి, శభన, సునీత, శ్రీనులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఉద్యోగ ప్రావీణ్యం కలిగి ఉండాలి

- క్రమశిక్షణకు మారుపేరు వనవాసి విద్య నిలయం
- దాతల సహకారం మరువలేనిది
- వనవాసీ ప్రాంత కోశాదికారి నరసింహారెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం,జూలై 23 (జనసంఘర్షణ):
విద్యతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని వనవాసీ కల్యాణ పరిషత్ ప్రాంత కోశాదికారి నరసింహారెడ్డి అన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయ విద్యార్దులకు చర్ల అటవీశాఖ కార్యాలయంలో సెక్షన్ అదికారిగా విదులు నిర్వహిస్తున్న ఇందుర్తి రాజేష్ సోదరుడు, యుఎస్ కు చెందిన ఎన్ ఆర్ ఐ దంపతులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఇందుర్తి రాహుల్, సుధారాణి దంపతుల రెండవ కుమారుడు శ్రేయాన్ బారసాల సందర్భంగా, చర్లలోని కొమరం భీం విద్యార్ది నిలయంకు రూ.15 వేల విలువ చేసే క్వింటా బియ్యం, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, భోజన ప్లేట్లతో పాటు ఒక పూట బోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కొమరం భీం విద్యార్ది నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో నరసింహారెడ్డి విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. గిరిజనుల అభ్యన్నతి కొరకు వనవాసీ సంస్ద విద్య, వైద్య రంగాలలో ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. సంస్ద ప్రభుత్వం నుండి ఎటువంటి విరాళాలు సేకరించదని, కేవలం దాతల సహకారంతో నడుస్తుందని వివరించారు. గిరిజన విద్యార్దుల కొరకు దేశ వ్యాపితంగా నిలయాలను ఏర్పాటు చేసి వారి జీవితాలలో వెలుగులు నింపుతోందని వివరించారు. రాహుల్, సుధారాణి దంపతులు ఏడాదిలోపే విద్యార్ది నిలయంకు గ్రైండర్, బెడ్స్, బియ్యం, ఇతర అవసరాలను సమకూర్చడం సంతోషకరమని పేర్కొన్నారు. వనవాసీ ప్రాంత సంఘటన మంత్రి ఆంజనేయులు మాట్లాడుతూ, బ్రిటీష్ పాలకులు అవలంబించిన విద్యా వ్యతిరేక విదానాల కారణంగా రవిచంద్రశుక్ల ప్రోత్సాహంతో 1952 లో అప్పటి ఉమ్మడి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జస్ పూర్ లో గిరిజన విద్యార్దుల అభ్యన్నతి కొరకు సంస్ద ప్రారంభమైనట్లు వివరించారు. అనంతరం దేశభక్తి కలిగిన లక్షలాది మంది విద్యార్థులు సంస్ద ద్వారా తీర్చి దిద్దబడ్డారని వివరించారు. అటవీశాఖ సెక్షన్ అదికారి ఇందుర్తి రాజేష్ మాట్లాడుతూ.. ఇక్కడి విద్యార్దుల క్రమశిక్షణ, వారు పఠించే సంస్కృత స్లోకాలు అద్భుతమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్దుల క్రమ శిక్షణను ఇతరులు చూసి నేర్చుకోవాలని పేర్కొన్నారు. విద్యార్దుల గొప్పతనాన్ని తెలుసుకున్న తమ సోదరుడు రాహుల్ స్పందించి విద్యార్థులకు సహాయ సహకారాలను అందచేసేందుకు ముందుకు వచ్చారని వెల్లడించారు. తాము చదువుకున్న రోజులలో పడ్డ కష్టాలను ఇతరులు అనుభవించకూడదనే ఉద్దేశంతో పేద విద్యార్దులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యార్దులు కూడా దాతల నమ్మకాన్ని నిలబెట్టేలా పట్టుదలతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఉన్నత చదువులు చదవబట్టే నేడు ఈ స్దితిలో ఉన్నామని దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టిసారించాలని కోరారు. వనవాసీ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ మాట్లాడుతూ.. విద్యార్దులు దాతలు అందచేసిన సహకారాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. పేద విద్యార్దుల చదువులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా సంఘటన కార్యదర్శి కోరం సూర్యనారాయణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కొమరం భీం విద్యార్ది నిలయ అద్యక్షుడు తాటి పాపారావు, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యురాలు సుజాత, లవన్ కుమార్ రెడ్డి, కొమరం భీం నిలయ ప్రముఖ్ ఆకుల సాంబయ్య, శబరి బాలికా నిలయ ప్రముఖ్ వరలక్ష్మి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఆర్ బి ఎస్ కే వైద్యురాలు డాక్టర్ స్ఫూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఘనంగా శుభాకాంక్షలు

- ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న పెద్దలు బిఆర్ఎస్ డాక్టర్, ఎంప అకీమ్ సామాజికసేవ కర్త

పోతంగల్/ జూలై 23/( జనసంఘర్షణ)
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయక నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పోతంగల్ మండల అధ్యక్షుడు డా. ఎమ్మె.ఏ. హకీమ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "బంగారు తెలంగాణ వారధి... భవిష్యత్తు తెలంగాణ రథసారథి... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న కేటీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని డా. ఎమ్మె.ఏ. హకీమ్ ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగుతూ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటూ, మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







# రేపు ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- పోతంగల్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం

పోతంగల్,/ జూలై 23/ (జనసంఘర్షణ):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నాయకుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం (24.07.2026) పోతంగల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ పోతంగల్ మండల అధ్యక్షుడు సుధాం నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం ఉదయం 9.30 గంటలకు పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించనున్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ సకాలంలో కార్యక్రమానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాల్లో కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న అనంతరం నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలకు తరలివెళ్లాలని సూచించారు. "జై తెలంగాణ.. జై జై తెలంగాణ" నినాదంతో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సుధాం నవీన్ కోరారు.





# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

- జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా మార్చిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)







సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలే నిజమైన వేడుకలకు నిదర్శనమని చాటుతూ.. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, అజ్మీర్ చరణ్ జన్మదినం సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. అజ్మీర్ భద్రమ్మ-గణేష్ దంపతుల ఆధ్వర్యంలో భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉప ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి యువత విశేషంగా స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గుగులోత్ హర్ష నాయక్ మాట్లాడుతూ.. "రక్తదానం మహాదానం మాత్రమే కాదు.. ఒకరి జీవితానికి కొత్త ఆశను అందించే గొప్ప మానవతా సేవ. తలసేమియా బాధిత చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుంది. అందుకే ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి" అని అన్నారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని, సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని నిర్వాహకులు పేర్కొన్నారు. జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా ఉంచి, ప్రాణదానానికి ఉపయోగపడే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం యువతకు ఆదర్శంగా నిలిచిందని పలువురు అభినందించారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాతలను వైద్య బృందం అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి పెంట్రా అనిల్ కుమార్, డాక్టర్ సిద్ధార్థ, శిబిర నిర్వాహకుడు నరేష్, ఏఎన్ఎం గుగులోత్ నీలాబాయి, కృష్ణవేణి, స్థానిక 10వ వార్డు సభ్యురాలు గుగులోత్ జ్యోతి రాములు, మాజీ వార్డు సభ్యుడు గుగులోత్ రవి నాయక్, స్థానిక నాయకులు బానోత్ రాందాస్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్, ఫణికుమార్, జంకిలాల్, మధు, సురేష్, నరేష్, మంగ్యా, అశోక్, వీరన్న, రవీందర్, వీరు, సాయి, సిద్ధు, బావుసింగ్, జామ, రాంబాబు, అనిల్, విఘ్నేష్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.ఈ కథనాన్ని దినపత్రిక శైలిలో మరింత ఆకర్షణీయంగా లేదా ప్రధాన శీర్షికతో మరింత ప్రభావవంతంగా కూడా మార్చగలను.

# విద్యార్థులపై నిర్బంధం ప్రజాస్వామ్యానికి ముప్పు

- పేరుపల్లిలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ దహనం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)




ఢిల్లీలో విద్యార్థులపై జరిగినట్లు ఆరోపిస్తున్న లాఠీచార్జ్‌ని ఖండిస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పేరుపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వై. ప్రకాష్ మాట్లాడుతూ.. దేశంలో విద్యార్థుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నా కేంద్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వంటి ఘటనలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ పరిణామాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన వారిపై లాఠీచార్జ్ చేయడం, అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం తగదని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయకుండా ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. లాఠీచార్జ్‌లో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వై. జానకి, అలెం గురువయ్య, చంద్రయ్య, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సంపత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై దాడులు చేస్తే సహించేది లేదు..

- కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక
- విద్యాసంస్థల బంద్‌కు పీడీఎస్ఎఫ్, డీఎస్ఎఫ్ఐ, బీడీఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు



కామారెడ్డి బ్యూరో:/జూలై 22/ (జనసంఘర్షణ)

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పీడీఎస్ఎఫ్, డీఎస్ఎఫ్ఐ, బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్‌రాజ్, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. జూలై 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు తమ సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇటీవల జరిగిన నిట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం ఢిల్లీలో శాంతియుతంగా నిర్వహించిన ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో అణచివేతకు పాల్పడటం, లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం వంటి చర్యలకు దిగడం అత్యంత అమానుషమని మండిపడ్డారు. విద్యార్థుల గొంతు నొక్కుతూ, విద్యారంగాన్ని పట్టించుకోకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే పేపర్ లీకేజీలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించాలని, విద్యపై కార్పొరేటీకరణ, వ్యాపారీకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువతపై దాడులు చేయడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జూలై 24న జరిగే విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఎంఆర్ఓ కార్యాలయంలో భూ సర్వేపై ఖమ్మం కలెక్టర్ సమీక్ష..

- పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్
- రైతుల సమస్యల తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,?సత్తుపల్లి,జూలై 23(జనసంఘర్షణ):

సత్తుపల్లి ఎంఆర్ఓ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన భూ సర్వే ప్రక్రియపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐ.ఏ.ఎస్. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి నియోజకవర్గంలోని రైతుల నుండి భూ సమస్యలు, సర్వే జాప్యం పాస్ పుస్తకాలకు సంబంధించి తనకు వచ్చిన పలు ఫిర్యాదులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా చూడాలని ఆమె కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. భూ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సత్తుపల్లి ఏ ఎం సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొంతు సుమలత, స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినం వేడుకలు

- నిరుద్యోగ యువతకు అండగా నిలిచిన భాస్కర్ రెడ్డి
- పోలీస్ ఉద్యోగాల కోసం శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి యువతకు చేయూత...







పోతంగల్, జూలై 23(జన సంఘర్షణ):

ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్న యువతకు అండగా నిలిచి, పోలీస్ ఉద్యోగాల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి తర్ఫీదు అందించిన మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి సేవలు అభినందనీయమని హంగర్‌ఫారం గ్రామ మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, వారికి అవసరమైన శిక్షణ అందిస్తూ భవిష్యత్‌లో వారు ఉన్నత స్థాయికి ఎదగడానికి భాస్కర్ రెడ్డి చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "నిరుద్యోగులకు చేయూత.. సమాజానికి సేవే మా బాధ్యత" అనే ఆశయంతో ఆయన కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని హంగర్‌ఫారం గ్రామ మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజలకు మరిన్ని సంవత్సరాలు సేవలందించే శక్తిని కల్పించాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుద్యోగ యువతకు, ప్రజలకు అండగా నిలవాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, మాజీ ఏఎంసి చైర్మన్ నీరడిగంగాధర్, మాజీ సర్పంచ్ ఏజస్ ఖాన్ , సర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# 2 కిలోల బంగారం.. రూ.52 లక్షల నగదు..

- ప్రభుత్వ అధికారి అరెస్ట్
- అక్రమాస్తులపై ఏసీబీ కొరడా.. రూ.28.14 కోట్ల ఆస్తులు గుర్తింపు





హైదరాబాద్/జూలై 23/(జన సంఘర్షణ)

అవినీతి, అక్రమాస్తులపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ మరోసారి కొరడా ఝుళిపించింది. ట్రాన్స్‌కో డీఈ ముత్యం వెంకటరమణకు సంబంధించిన నివాసాలు, ఆస్తులపై ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో భారీగా నగదు, బంగారం, విలువైన వస్తువులు బయటపడినట్లు సమాచారం. సోదాల్లో 2 కిలోల బంగారం, రూ.52 లక్షల నగదు, మూడు కార్లు, సుమారు రూ.30 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, 20 ఖరీదైన మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా వెంకటరమణ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులపై కూడా ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ఆయన భార్య పేరుపై 10 ఫ్లాట్లు, ఖానామెట్‌లో +o5 కమర్షియల్ భవనం, మూసాపేట్, ఆంజనేయనగర్ ప్రాంతాల్లో +o3 భవనం, మరో 4 రెసిడెన్షియల్ ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. మొత్తంగా సుమారు రూ.28.14 కోట్ల విలువైన ఆస్తులను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అక్రమాస్తుల కేసులో ముత్యం వెంకటరమణను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ సోదాలతో ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమ సంపాదనకు పాల్పడుతున్న అధికారుల్లో మరోసారి కలకలం రేగింది.

# నూతన సర్కిల్ ఇంక్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నిగిడాలా సురేష్

- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, టీం పట్వారీ.



హైదరాబాద్ సిటీ, కుత్బుల్లాపూర్ ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇంక్స్పెక్టర్‌గా నిగిడాలా సురేష్ బాధ్యతలు స్వీకరించటం జరిగింది. ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, టీం పట్వారీ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మట్లాడుతూ.. ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి తన వంతు కావాల్సిన సహకారం ఎల్లప్పుడు ఉంటుంది అని,ఎటువంటి సందర్భంములో ఐనా సరే తాను సహాయంగా, వెంట ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. రవి, నాగయ్య, శివ చారి,కిట్టు,బాబ్జి, స్వరూప, ప్రవీణ్ మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న పట్వారీ శశిధర్

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 23, (జన సంఘర్షణ):



శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్పొరేటర్లు, అధ్యక్షులు మరియు "బిఎల్ఓ" లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో "శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లలో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించబడకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎస్ఐఆర్ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని కోరారు. ప్రతి డివిజన్‌లో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సులు నిర్వహించి, ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో సరిచూసుకునేలా చూడాలని, ప్రతి ఇంటికి చేరుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని" పార్టీ నాయకులు, కోఆర్డినేటర్లు, బీఎల్ఏలు మరియు కార్యకర్తలకు సూచించారు. "సర్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, మీ పేరు ఓటరు జాబితాలో నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటరు నమోదు వివరాలు సరైనవిగా, తాజాగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ చివరి దశలో ఉందని, ఇది అత్యంత కీలకమని తెలిపారు. ఓటర్ల నుండి వివరాల సేకరణ (ఎన్యుమరేషన్) ఫారమ్‌లు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఓ, టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# పోతంగల్‌లో ఘనంగా భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన అభిమానులు

కోటగిరి, జూలై 22 (జనసంఘర్షణ):





స్థానిక ప్రజా నాయకుడు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కోటగిరి మండల కేంద్రంలో అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి భాస్కర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా అభిమానులు రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ జన్మదిన వేడుకలను నిర్వహించడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నిరుపేదలు, నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న భాస్కర్ రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో ఆయనకు మరింత మంచి భవిష్యత్తు ఉండాలని, భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆశీర్వదించాలని కోరుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు, నాయకులు, ప్రజల ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా, సంతోషకరమైన వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పొతంగల్ అధ్యక్షుడు, పుప్పల శంకర్, మాజీ ఎంపీటీసీ గంధపు పవన్, మాజీ ఎంపీటీసీ కేశ వీరేశం, మాజీ సర్పంచ్‌ఏజస్ ఖాన్, జుమ్మా ఖాన్, గంట్ల విట్టల్, వర్ని శంకర్, దిలీప్, సర్పంచ్ వాసు, సర్పంచ్ షాజీ పటేల్, ఉప సర్పంచ్ గులాం నబి,దత్తు రాజు, ధనరాజ్, మున్నూర్, షాన్ పాషా, ఫుల్ కంటి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
శుక్రవారం
24 జులై 2026

## టాక్సిక్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం



కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం ’టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ’టాక్సిక్’ ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన ’మనసాగదే’ పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన ’వీరభద్రుడు’ సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న ’విశ్వనాథ్ అండ్ సన్స్’ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రాజకీయ ఎంట్రీ ఆధారంగా రూపొందిన జననాయగన్

తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం ’జన నాయగన్’ తెలుగులో ’జన నాయకుడు’ పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన ’భగవంత్ కేసరి’ స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా ’భగవంత్ కేసరి’ సినిమానే గుర్తొస్తుంది. విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ధి చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్. శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే ’జన నాయకుడు’లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొందింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.




## రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం ’ప్రళయ్’పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.

రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. ’ప్రళయ్’ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.



## బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం ’ది ఇండియా స్టోరీ’ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co